# 3. వినాయకచవితి

Name - 

4వ తరగతి
విషయం:-తెలుగు

నిజం తెలుసుకున్న కుమారస్వామి "సోదరా! నీ శక్తియుక్తులను నేను గ్రహించలేకపోయాను. సమస్యలను పరిష్కరించి, విఘ్నరాజువు కాదగిన అర్హత కలవాడివి నీవే" అని గణేశుణ్ణి కౌగిలించుకున్నాడు. ఇలా వినాయకుడు గణనాయకుడు అయ్యాడు. ఆ రోజే 'గణేశ చతుర్థిగా' ప్రసిద్ధి చెందింది. ఇది కూడా భాద్రపద మాసంలో శుక్లపక్ష చతుర్థినాడే జరిగింది. అందుకే మన దేశంలో అందరూ వినాయకచవితి పండుగను ఎంతో విశేషంగా జరుపుకొంటున్నారు.

ఆ రోజున మట్టితో చేసిన వినాయకుని విగ్రహానికి పూజలు చేయడం ఆచారం అయింది. వినాయకచవితి రోజున పూలతోబాటు ప్రత్యేకంగా ఇరవై ఒక్క రకాల ఆకులతో పూజ చేస్తారు. వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, లడ్డూలు, కుడుములు, పండ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. గణపతి నవరాత్రి వేడుకలను గొప్పగా చేస్తారు. తర్వాత వినాయక విగ్రహాలను ఘనంగా ఊరేగిస్తారు. దగ్గరలోని సముద్రం, నది, చెరువు లేదా బావి నీటిలో నిమజ్జనం చేసి పండుగను ముగిస్తారు.

**I. పై పేరాను చదివి,సరియైన సమాధానంను క్లిక్ చేసి గుర్తించండి.**

**1. గణ నాయకుడు ఎవరు ?**

కుమార స్వామి  వినాయకుడు  శివుడు

**2.దేనితో చేసిన వినాయకుని విగ్రహానికి పూజలు చేయడం ఆచారం అయింది.**

ప్లాస్టిక్ తో చేసిన  మట్టితో చేసిన  సిమెంటుతో చేసిన

**3. వినాయక చవితి రోజున ప్రత్యేకంగా ఎన్ని రకాల ఆకులతో పూజ చేస్తారు?**

22  28  21

**4. కింది వాటిలో వినాయకునికి ఇష్టమైన నైవేద్యం ఏది?**

జిలేబీలు  ఉండ్రాళ్ళు  పచ్చడి

**5. గణపతి వేడుకలు ఎన్ని రోజులు జరుపుకుంటాము?**

10  8  9

Designed by MAHESH MACHARLA.SGT.MPPS KOTHAPET(O/C).JAGTIAL.

పిల్లలూ..10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.